# ఆలంబన

'పూర్వాషాఢ'



## 1

"ఎవరబ్బా అది! ఏదో తెలిసిన మొహంలా వుందే. జగన్నాధం ఆ వస్తున్న అతన్నిచూస్తూ ఒక్కనిముషం ఆగాడు. జనంతో పేవ్‌మెంటు చాలా రద్దీగావుంది. అంతమంది మనుషులున్నా జగన్నాధానికి రంగారావుని గుర్తుపట్టడం అంతకష్టం అవలేదు.

ఎటోచూస్తూ వస్తున్న రంగారావు వీపుమీద గట్టిగా ఎవరిదోచెయ్యి పడటంతో ఉలిక్కిపడి యిటుతిరిగి చూశాడు "జగూ......!" అంటూ స్నేహితుడిని అమాంతం కౌగలించేసుకున్నాడు. స్నేహితులిద్దరూ ఒకళ్ళనొకళ్ళు యోగక్షేమాలు కనుక్కొని కబుర్లలో పడ్డారు కబుర్లు చెప్పుకుంటూనే కన్నాట్ సర్కస్‌కి వచ్చారు

ఇంతకి నువ్వు ఎప్పుడువచ్చినట్టు ఎక్కడ మకాం? ఓకార్డుముక్క వ్రాసిపడేస్తే నీ సొమ్మేంపోయిందిరా! చుక్కతెగిపడినట్టొచ్చావ్!"

"నాయనా ఆరేళ్ళవొస్తుంది నువ్వు ఎక్కడున్నావో ఎవడికైనా తెలిసి ఏడుస్తేనా? ఒక్క ఉత్తరంవ్రాసిన పాపాన ఎప్పుడైనా పోయావ్ పైగా యిప్పుడు నన్ను అనొచ్చావ్. అంతేకాద అంతే నాలాంటివాళ్ళు నీకెక్కడ గుర్తుంటారు!"

"ఏడిశావు లేవోయ్ పెధవకబుర్లు. నా ఎడ్రసు తెలియదు, నువ్వంటే మాత్రం నేను నమ్మొద్దూ ఏ పూటకూళ్ళమ్మ యింట్లో నేమిటి మకాం?"

"మా ఆవిడ దూరపు బంధువులెవరో కరోల్బాగులో వుంటేనూ..."

"అక్కడ దిగాడు మహానుభావుడు, అంతేనా! ఆలిపంకవారు ఆత్మబంధువులైరి మరి. అక్కడ కాకపోతే యింకెక్కడుంటావ్?"

"కాదురా బాబూ నాకా ఢిల్లీ కొత్త. ఎక్కడ ఏముంటాయో కూడా తెలియదు అందుకని అక్కడ దిగేనేకాని, నాకు మాత్రం ఏం పరిచయం వుందనీ వాళ్ళతో?"

అయితే ఒకపని చేద్దాం ఇద్దరం నాకార్లో కరోల్బాగు వెళదాం, మీ వాళ్ళకి బైబై చెప్పేసి సామాను తీసుకు మా యింటికి వచ్చెయ్"

"నే వొచ్చి మూడ్రోజులయింది ఎలాగా ఎల్లుండి వెళ్ళిపోతాను, ఇన్నాళ్లూవుండి యిప్పుడు మకాం మార్చేస్తే బావుండదు. రేపు డ్యూటీనుండి ఎప్పుడు వస్తావో చెప్పు అప్పుడు కలుద్దాం."

ఒక్క నిముషం రంగారావు ముఖాన్ని పరీక్షించి చూశాడు జగన్నాధం, ఏదో మనసులో అనుకున్నట్టున్నాడు వెంటనే యిలా అన్నాడు!

"రంగా, నిజంగా చెప్పు మా ఇంట్లో వుండేందుకు ఏదైనా అభ్యంతరము వుందా! నిర్మొహమాటంగా చెప్పు, నేనేమి అనుకోను"

గతుక్కుమంది రంగారావు మనస్సు.

"ఛ! అదేమిటిరా? నీతో వుండడం కంటే నాకు కావలసిన దేమిటి. నువ్వు అలా అపార్థం చేసుకుంటావంటే యిలా అని వుండేవాడిని కాదు పద మీ యింటికే పోదాం, మరి ఒక్క షరతు రేపు ఆఫీసుకి శెలవు పెట్టెయ్యాలి. సరేనా?"

కరోల్బాగులో చుట్టాలింట్లోవున్న సామాన్లు తీసుకుని వచ్చేటప్పుడు హోటల్లో భోజనం కానిచ్చి, మద్రాస్‌హాల్ నమిల్సూ, డిఫెన్సు కాలనీలోవున్న జగన్నాధం యిల్లు చేరుకున్నారు స్నేహితులిద్దరూ

కారు ఆగిన శబ్దంవిని తలుపు తీసిన నళిని క్రొత్తవ్యక్తిని ఆశ్చర్యంగాచూస్తూ గుమ్మంలోనే నిలబడిపోయింది

నళినీ! నా బెస్టు ఫ్రెండు, రంగారావని చెపుతుంటానే ఆ మహానుభావుడు వీడే. నా వైఫ్‌రా అంటూ ఒకళ్ళనొకళ్ళకి పరిచయం చేశాడు జగన్నాధం.

"నమస్కారమండీ! మీ గురించే ఎప్పుడూ చెపుతూ వుంటారు, ఇన్నాళ్ళకు చూడగల్గాను లోపలకు రండి" అంటూ ఎంతో మర్యాదగా ఆహ్వానించింది నళిని రంగారావును సోఫాల్లో కూర్చోబోతున్న వాళ్ళతో.

"ఏకంగా భోజనాల బల్ల దగ్గరే కూర్చుని మాట్లాడవచ్చుగా" అంది వాళ్ళు తాంబూలం వేసుకున్న విషయం గమనించలేదు నళిని.

"సారీ నళినీ! మా భోజనం అయిపోయింది. నువ్వు భోంచేసి రెండు కప్పుల వేడి వేడి కాఫీ యిస్తే చాలు. కొంచెం హాస్పింగుతో చెప్పి. నా బెడ్ కూడా వీడి గదిలో వేయించు. పిల్లలిద్దరూ

## చందా రేట్లు

## ప్రగతి

| | ఏజంటు ద్వారా | పోస్టు ద్వారా |
|---|---|---|
| 3 నెలలకు | 6-50 | 7-80 |
| 6 నెలలకు | 13-00 | 15-60 |
| 12 నెలలకు | 26-00 | 31-20 |

— సర్క్యులేషన్ మేనేజర్.


నా మంచంమీద పడుకుంటూ రివాజ్."

కబుర్లు చెప్పుకుంటూ పడుకున్నారు స్నేహితులిద్దరూ. జగన్నాథం నిద్రపోయినా, రంగారావుకి ఆలోచనల్తో కన్నుమూత పడటంలేదు. "జగన్నాథం సంసారం గురించే ఆలోచనలు తను ఈ అయిదారేళ్ళనించీ. ఎప్పుడు తన స్వంతవూరు వెళ్ళినా, ఏదో ఒక క్రొత్తవిషయం జగన్నాథం భార్య గురించి వింటూనే వున్నాడు తను చిన్నవిషయాలు తన మనసులో జగ్గుభార్యను గురించి తను వూహించిన దానికి ఒక రూప కల్పన చేశాయి. తను ఎప్పుడు ఆవిడ గురించి ఆలోచించినా వెంటనే తన కళ్ళముందు ఆవిడ చిత్రం ప్రత్యక్షం అవుతుంది. ఆ ఫోటోలో జగ్గు పెళ్ళాం తెల్లగా సన్నంగా లతాంగిలా వుంటుంది. భుజాలవరకూ కత్తిరించుకున్న జుట్టూ, చేతుల్లేని జాకెట్టూ, లేత రంగు పల్చని ఉల్లిపొరలాంటి చీర, పమిటి జారిపోతూ వుంటుంది. పెదిమలకి బుగ్గలకి కనురెప్పలకీ రంగులూ, బొట్టు ఉండదు. ఎత్తు మడమల జోడుతో మరింత పొడుగ్గా, కనిపిస్తుంది. ఒక చేతికి వాచీ. రెండోచెయ్యి గాజుల్లేకుండా బోడిగా వుంటుంది. ఎడంచేతిలో పెద్ద హేండ్బేగూ, చెవులకి చేటల్లా పెద్ద పెద్ద లోలాకులు వేళ్ళాడుతూ వుంటాయి. ఆవిడ చేత మెళ్ళో ఒక బెల్టూగొలుసూ కట్టించుకొని 'సిట్' అనగానే కూచ్చుంటూ 'స్టేండ్' అనగానే నిల్చుంటూ, ఆవిడ తనవైపు చూసినంత మాత్రాన్నే తోకాడించే చిన్న కుక్క పిల్లలా జగన్నాథం వుంటాడేమో అని తన ఊహ ఇన్నాళ్ళు కాని ఇప్పుడేమిటో అంతా తారుమారుగా కనిపిస్తోంది

అందరిలాగా మామూలుగానే వుండే ఈవిడ. జగన్నాథం జాలూకు ఎవరు వెళ్ళినా, ఆవిడ గుమ్మం త్రొక్కనివ్వదనీ, వీధిలోంచే తరిమేస్తుందనిఅన్నారు ఎంత అబద్ధం! ఎంత మర్యాదగా మాట్లాడిందామె! మొగుడు వచ్చేవరకూ భోజనం కూడా చెయ్యకుండా కూర్చుంది. ఏమిటో ఏదీ నిర్ణయించుకో లేకుండా వున్నాడు రంగారావు.

ఆలస్యంగా పడుకున్నాడేమో నిద్ర లేచేసరికి కొంచెం ఆలస్యం అయింది. మొహం కడుక్కొని వెనక వరండాలోకి అడుగు పెట్టబోతున్న వాడు అక్కడి దృశ్యంచూసి ఒక్క అడుగు వెనక్కు వేశాడు. కాఫీ కప్పు అందిస్తున్న భార్యను ముద్దిస్తేనే కాని కాఫీ తాగను అంటూ పేచీలతోనే చెప్తున్నాడు జగన్నాథం. "పిల్లలు చూస్తారు మీ ఫ్రెండ్ లేచేవేళ కూడా అయింది" అంటోంది నళిని.

వాళ్ళ అన్యోన్యత చూసిన రంగారావు మనస్సు ఆనందంతో నిండిపోయింది తను లేచినట్లు వాళ్ళకు తెలియాలని చిన్నగా దగ్గాడు.

"రంగా! ఇలా బయటికి రారా బాగా నిద్ర పట్టిందా? రా కూర్చో" అంటూ ఒకకుర్చీ దగ్గరగా లాగాడు జగన్నాథం

ఎదురుగా ఇంకో చిన్న కుర్చీలో ఒక అబ్బాయి వున్నాడు. పైజమా, కుర్తాలో.

"మా అబ్బాయి రాహుల్. ఇంట్లో 'చిన్నా'అని పిలుస్తాం. 'అంకుల్కి గడ్మార్నింగు' చెప్పావా చిన్నా?" అంటూ కొడుకువైపు చూశాడు.

"గుడ్ మార్నింగ్" సిగ్గుపడుతూ అన్నాడు చిన్నా.

నళిని చీర కుచ్చిళ్ళు పట్టుకుని. ఆమెమీద వాలి నట్లు నించుంది వాళ్ళ అమ్మాయి రెండేళ్ళ జ్యోతి.

స్నానం వగైరా ముగించి వచ్చేసరికి బ్రెక్ఫాస్టు రెడీగా వుంది. కొడుకుని జగన్నాథం ఎత్తుకు తీసుకు రావడం చూసి. ఆశ్చర్యపోయాడు రంగారావు. "ఇంత పెద్దవాడిని ఎత్తుకోవడం ఏమిటి!" అను కున్నాడు కూడా.

* * *

## 2

"వంట ఎవరు చేస్తారండీ! అమోఘంగా వుంది."

"తనే చేస్తుందిరా. వరమ మొండి అనుకో. నౌకరు చేత చేయించకూడదా అంటె వినదు, పైగా లెక్చర్లు మొదలు పెడుతుంది. రోజూ యింత రుచిగా చేసి పడేస్తుంటె మరి ఈ కళేబరం యిలా పెరిగిపోక యింకేమవుతుంది!"

"నీ వళ్ళు పెరగటం మాట ఎలా వున్నా మీసం మాత్రం గొప్పగా పెరిగిందిరా. నిమ్మకాయలు నిలబెట్టొచ్చు. ఏమండీ! ఏ మధ్యరాత్రిలోనో మెలకువవస్తే నిడివి చూసి దడుసుకోరూ మీరూ! నేనైతేనా ఒక కత్తెర తీసుకుని, వాడుమంచినిద్దలో వున్నప్పుడు కసుక్కున కత్తిరించి పారేసేవాడిని."

సిగ్గుతో నళినిబుగ్గలు ఎర్రగా అయిపోయాయి. జగన్నాథం కళ్ళెగరేస్తున్నట్లు కన్నుగీటాడు భార్యవైపు. "ఏమిటా పెంకితనం" అన్నట్లు చూసిన నళినిని చూస్తూ మీసాల సందుగుంచి సన్నగా నవ్వుకున్నాడు. రంగారావు చూడడంలేదని వాళ్ళఊహ. కాని వారచూపుతో అన్నీ చూస్తూనేవున్నాడు రంగరావు అరెళ్ళై పెళ్ళయినా, వాళ్ళు హనీమూన్ దంపతుల్లాగే కనిపిస్తున్నారు

భోజనాలు ముగించి మళ్ళీ కబుర్లలో పడ్డారు.

"రంగా. ఈమధ్య ఎప్పుడైనా మనవూరు వెళ్ళేవా? ఎలావున్నారు మనవాళ్ళంతా"

"అంతా అంతే!"

కొంచెం ఇబ్బందిగా మొహంపెట్టి "అదేరా! మా అమ్మ నాన్నగారు కులాసాగావున్నారా! నువ్వు వెళ్ళి చూశావా?"

"నిమూవాళ్ళకి, ఉత్తర ప్రత్యుత్తరాలుకూడా లేవెమిటిరా!"

"ఉత్తరాలు వ్రాయకేం నేను కనీసం నెలకి ఒక వుత్తరమైనా వ్రాస్తాను. వాళ్లూ జవాబులు వ్రాస్తారు, కాని. అందులో పూర్వం వున్న ఆప్యాయత లోపించిందేమో అనిపిస్తుంది. ఇవాళ యిలా మళ్ళీ నీతో మాట్లాడుతున్నానంటె నాకు యెంత సంతోషంగా వుందో ఆ భగవంతుడికే తెలియాలి. మన స్నేహం ఈనాటిదికాదు. మళ్ళీ యిలా ఇంత తీరికగా మాట్లాడుకునే అవకాశం వస్తుందో రాదో. నా గురించి యింకా వాళ్ళు అలాగే అనుకుంటున్నారా! ఏమీ దాచకుండా చెప్పు

"మీ అమ్మని, నాన్నగార్ని చూస్తె యెంతో బాధగా వుంటుందిరా జగ్గూ! మీ అన్న వదినల సంగతా అలావుంది, నువ్వా యిలా చేశావు. ఆఖరికి పెద్దకాలంలో మనశ్శాంతి కరువయింది వాళ్ళకి."

"రంగా! నళినిని చూశాక కూడా అలాగే అంటున్నావా యింకా! నువ్వుకూడా వాళ్ళ అభిప్రాయాలకే ప్రాధాన్యం యిస్తున్నావా?

"అదికాదురా నా అభిప్రాయం యెలావుంది అన్నది కాదు ప్రశ్న, ఒక్కనాడు 'నా కొడుకు ఇల్లు' అంటూ వెళ్ళివుండే ఆస్కారం లేకుండా పోయింది కదా వాళ్ళకి అని. మీ వదిన సంగతి అందరికి తెలిసినదే. కదా, మీ అన్నయ్యకే లేదు పరపతి, ఇంక నువ్వా వాళ్ళ యిష్టానికి వ్యతిరేకంగా చేసుకున్నావు. నీ భార్య గురించి నాకు పెద్ద

(మిగతా 73వ పేజీలో)

# ఆలంబన

(40 వ పేజీ తరువాయి)

అభిప్రాయం వుండనుకుంటే అది పొరపాటు కాని మీ అత్తకూతుర్ని చేసుకుంటే బావుండును అని వాళ్ళన్నప్పుడు నువ్వు యిలా చెయ్యడం ఎంతవరకూ సమంజసం అన్నది ప్రశ్న.

"అంటే నీ వుద్దేశ్యం మా అత్త కూతురు విజయని చేసుకుంటే బావుండేదని అంతేనా?"

ఆహా! అదికాదు పోనీ ఆ పిల్ల నచ్చక పోతే యింకో సంబంధం. కానీ చూసి చూసి. యిలాంటి రెండో పెళ్ళిపిల్ల, అందులోనూ అప్పటికే ఒక కొడుకు కూడానూ.." ఎంతైనా మన ఆచారాలకో విరుద్ధం."

"ఆచారాల మాట అలా వుండనీ మా అత్త సంగతి నీకు తెలుసుగా, మాయింటి కల్లో తింటూ మా అమ్మ చేత అడ్డమైన చాకిరీ చేయించుకుంటూ వుండేదేకాని ఒక్కనాడు ప్రేమగా అభిమానంగా మమ్మల్ని చూడడం నీకు తెలుసా?"

జగ్గూ అవి తెలుసుకునేందుకు మనకెంత వయస్సని అప్పుడు? నువ్వు పైలెట్టువు అయిపోయావు పెద్ద జీతం తెస్తున్నావంటే ఎంత సంతోషించింది ఆవిడ, మీ అమ్మకంటే ఎక్కువగా అందరికీ చెప్పుకు మురిసి పోయిందావిడ."

"అదేరా, అదే నే చెప్తున్నదీను. మా యింటికి అన్నిసార్లు వచ్చేది. ఎప్పుడూ ముద్దుకైనా 'శలవలకి మా వూరు రండిరా' అనేది కాదు. ఒకరోజు నేనూ, విజయ వీధి వరండాలో కూర్చొని ఆడుకుంటున్నాం. నాకు పదేళ్ళేమో అప్పుడు. ఆ వరండాలోనే మాకు కొంచెం దగ్గర్లోనే ప్రక్కింటి పిన్నిగారూ, అమ్మా, అత్తయ్య మాట్లాడుకుంటున్నారు. మాటల మధ్యలో మా వైపు చూస్తూ పిన్ని అమ్మతో అంది, "అక్కయ్యా! ఈడూ జోడూ బాగుంటుంది. జగ్గుకి విజయని చేసుకోండి" వెంటనే అత్తయ్య అంది "అదేమిటండీ వదినగారూ, అదెలా కుదురుతుందీ? ఎదురు మేనరికమాయె మీరు అలా అంటుంటేనే నా గుండె గతుక్కుమన్నట్టవుతుంది" అని. ఎవరైనా హాస్యానికి విజయ నా పెళ్ళాం అన్నా అత్తయ్య వెంటనే తన అయిష్టతని వ్యక్తపరచేది.

అలాంటిది నేను పెద్ద ఉద్యోగస్తుడి నవగానే ఎక్కడలేని అభిమానం వొచ్చేసింది నామీద. నన్ను పిలవనూ పిలిచింది, పిల్ల నిస్తాననీకూడా. ఆ ప్రేమ అంతా నా మీద కాదు. నా హోదామీద - నా జీతం మీద."

"పోనీ మీ అత్తయ్య కూతురు కాకపోతే ఇంకో అమ్మాయి. మన దేశం గొడ్డుపోయిందా?"

"అదీ అయింది మా వాళ్ళు రెండు మూడు సంబంధాలు తెచ్చేసరికి. మా అత్త ధర్మమా అని నేను తాగుబోతునన్న వదంతి వాళ్ళకి తెలిసి పిల్లనివ్వమంటూ వెనక్కి తగ్గారు."

దానికీ నువ్వు చేసిన పనికీ సంబంధం ఏమిటిరా ఎంతైనా కుక్క ముట్టుకున్న కుండే కదురా."

"రంగా, చదువుకున్న వాడివి. లోకజ్ఞానం వున్న వాడివి. నువ్వుకూడా అలా అంటుంటే నాకు ఎంతో బాధగావుంది."

"అది కాదురా. మీవాళ్ళ పరువూ ప్రతిష్ఠా కొంచెం ఆలోచించి యింకో అయినింటి పిల్లను చేసుకోవలసింది. అప్పుడు నీమీద దుష్ప్రచారం చేసే అవకాశం మీ అత్తకి కాని యింకెవరికి కాని వుండేది కాదు.

"విధవా పునర్వివాహం అంటూ, వీరేశలింగం గారంటూ పెద్ద కబుర్లు చెప్పిన నువ్వేనురా యిలా మాట్లాడుతున్నది"

"జగన్నాథం విధవలకి పునర్వివాహం మంచిది అని యిప్పుడూ అంటాను. కాని, నీకేం కర్మరా! ఎవడో భార్యా విహీనుడు ఇలాంటి వాళ్ళని చేసుకోవాలి కాని నువ్వా?"

"అంటే సంస్కరణని గురించి చెప్పడం మాత్రమే మనపని. కాని ఆచరణ దగ్గరకు వచ్చేసరికి మనందూరమవాలన్నమాట ఒకవేళ ఒకవిడోని మేరేజ్ చేసుకుని సంస్కరణ చెయ్యాలి అంటే మనం విడోయర్స్ కాలంటావ్ అంతేనా?"

"అలా అంటే నేనేం చెప్పనురా? నువ్వు వన్ సైడెడుగా మాట్లాడుతున్నావు. ఆపిల్ల గురించిలా వుండనీ. నీమీదే ఆశలన్నీ పెట్టుకున్న తల్లీ తండ్రీ మాట ఎప్పుడైనా ఆలోచించావా?"


"వాళ్ళ ఆశలు ఒక ప్రక్క, నా ఆశయాలు ఒక ప్రక్క. రెండేళ్ళపాటు నా మనస్సులో ఘోర యుద్ధం జరిగింది ఈ రెండిటికీ. చివరకు నా ఆశయాలకే బలం ఎక్కువ అని తేలేకే నేనీపని చేశాను"

"సంఘంతో నాకు పనిలేదు అంటే అది వృత్తి బుద్ధి లేనిమాట. సంఘంలో బ్రతుకుతున్న మనం మన చుట్టూ వున్న వాళ్ళ గురించి ఆలోచించక తప్పదు. వాళ్ళు నిషేధించినవి, వాళ్ళు హర్షించలేనివి చేసి, నెగ్గుకురాలేం. ఆచారాలంటూ వున్నప్పుడు వాటిని ధిక్కరించలేం. వీరేశలింగంగారు మాత్రం తను చేసుకున్నారా వెధవపెళ్ళి?"

"సంఘం! సంఘం! సంఘం అంటే ఏమిటిరా? నువ్వూ నేనూ, మనలాంటి వాళ్ళు, మన చుట్టూ వున్నవాళ్ళూ యింకొంతమంది. అందరినీ ఒప్పించే లాంటి పని ఎవరూ చేయలేరు. ఒకడు బాగుందంటే రెండోవాడు కాదంటాడు. ఒక కుటుంబంలో వాళ్ళకే భిన్నాభిప్రాయాలూ భిన్నరుచులూ వుంటాయి కదా. అలాంటిది సంఘంలో ప్రతిఒక్కడినీ ఒప్పించేటట్టు చెయ్యడం ఎవరితరం? ఆచారాలన్నవి ఈ సంఘం తయారుచేసినవే. మన పెద్దవాళ్ళు ఏం చేసేవారో మనం అదే చేస్తేనే ఆచారం అవుతుంది. అంటే కాలానుగుణంగా మనం మారితే అది తప్పు అన్నమాట. తరానికీ తరానికీ మధ్య యిలాంటి అభిప్రాయభేదాలు తప్పవు ఇప్పుడు నువ్వన్నట్టు ఇంకో ముప్ఫై ఏళ్ళ తరువాత నీ కొడుకుని వుండమనడం న్యాయమేనా? వీరేశలింగంగారు చేసుకోలేదంటావ్. అప్పుడు బాల్యవివాహాలుండేవి. ఆయనకి ఎప్పుడో చిన్నతనంలోనే వివాహం అయిపోయి

## సంక్రాంతి ముగ్గులు

"రత్నపీఠము"



గొట్టిపాటి లీలావతి, అనంతపురం.

వుంటుంది. ఆయనకి బాగా లోకజ్ఞానం వచ్చేసరికే వివాహితుడై వుంటాడు. అందువలన తన చేతులతో తనే ఎన్నో విధవ పెళ్ళిళ్ళు చేసి చూపించాడు లోకానికి. నాకు పెళ్ళిచేసుకొనే అవకాశం వుంది కనుక ఆయన చెప్పినదాన్ని స్వయంగా ఆచరణలో పెట్టాను."

"ఏమిట్రోరా నీతో వాదించడంకష్టం"

"ఇంతకీ పెళ్ళిచేసుకోవలసింది నేనుకానీ, మా అమ్మా నాన్నా కారు కదురా? నాకు నచ్చిన అమ్మాయిని చేసుకుంటే నేను సుఖపడతానా లేక వాళ్ళకి నచ్చినదాన్ని నాకిష్టం లేకపోయినా చేసుకోవాలా? నళినిని చూడు ఏం లోపం కనిపిస్తుంది నీకు? మాదగ్గరకు వచ్చి నాల్గురోజులయిండి ఆ అమ్మాయి ప్రవర్తన నచ్చలేదన్నా ఇంకా అర్థం వుంది కానీ, వాళ్ళు ఎప్పుడూ నళినిని చూడనైనా చూడకుండా ఏదేదో వూహించుకోవడంలో అర్థం ఏమిటి?

......... రంగారావు ఏమీ మాట్లాడలేక పోయాడు. ఒక్క నిముషం ఆగి మళ్ళీ జగన్నాథమే అన్నాడు.

"అసలు ఏ పరిస్థితులు నన్ను ఈ పని చేయించాయో వింటే నువ్వు నన్ను అపార్థం చేసుకోవు.

* * *

"రమేష్ నాతోటి పైలట్. నా ప్రాణ స్నేహితుడు నేను అప్పటికి బ్రహ్మచారిని. రమేష్‌కి పెళ్ళయింది. ఒక కొడుకు. అతని వైఫ్ అంటే మిసెస్ రమేష్ కూడా చాలా లైవ్లీగా వుండేది ఆవిడకు తల్లీ, తండ్రీ లేరు అన్నదమ్ములున్నా అభిమానాల్లేవు ఒకరోజు నేనూ రమేష్ స్కూటరు మీద వస్తున్నాం. ఏక్సిడెంటయింది నాకు చిన్న దెబ్బలే తగిలాయి. కాని రమేష్‌కు బలంగా తగిలాయి. స్పృహ కోల్పోయాడు. ఆస్పత్రిలో చేర్చాం. ఆ మూడురోజులూ మిసెస్ రమేష్‌కి సహాయంగా నేనూ ఆస్పత్రిలోనే వున్నాను.

తెలివి వచ్చాక రమేష్ నన్నూ భార్యనీ దగ్గరగా పిలిచి యిలా చెప్పాడు

'జగన్! ఇలాంటి దూరపు వూళ్ళల్లో నీలాంటి మిత్రులే మాకు ఆప్తులు రాహుల్ సంగతి నీకు తెలుసు. వాడికి పోలియోతో రెండుకాళ్ళూ పనికి రాకుండా పోయాయి ఏడాది వయస్సువాడికి. నళిని అన్నయ్యల గురించి కూడా నీకు చెప్పానుఎప్పుడో నేను తప్పితే నళినికీ బిడ్డకీ ఏమీ రక్షణలేదు. వాళ్ళని దిక్కులేని వాళ్ళుగా చేసేస్తున్నాను ఒక్క మాట యివ్వు జగన్ నువ్వు ప్రమాణం చేస్తేనే నేను ప్రశాంతంగా కన్నుమూయగలిగేది ఒక ప్రాణస్నేహితునిగా నిన్ను అర్థిస్తున్నాను."

నా గొంతు దుఃఖంతో పూడుకుపోయింది. ఆలోచించేందుకు టైములేదు. రమేష్ చేతిలో చెయ్యి వేశాను. తన కుటుంబం బాధ్యత నాది అని చెప్పాను.

జగన్! నా రాహుల్‌కి తండ్రిని చూపించు నా నళిని జీవితం అడవిగాచిన వెన్నెల చేయకు. నళినీ! నాలుగేళ్ళ మన వివాహ జీవితంలో నాకు అన్నివిధాలా సహకరించావు. నా మాట ఎప్పుడూ కాదనలేదు. ఈ నా ఆఖరిమాటనుకూడా అలాగే మన్నించు నువ్వు మళ్ళీ పెళ్ళి చేసుకొని రాహుల్‌కి తండ్రిని యియ్యి నా కోసం ఈ త్యాగాన్ని చెయ్యి అంటూ ఏడుస్తున్న నళిని చేతిని తన హృదయంపై వుంచుకొని "ఇది ప్రమాణం కమా" అంటూ ప్రాణం విడిచాడు

ఆ దృశ్యం తలచుకొంటే ఈ నాటికీ నా కళ్ళలో నీరు నిలుస్తుంది నళిని అన్నలు రాలేదు చెల్లిల్ని తీసుకు వెళ్ళలేదు మా లోకాలిటీలోని ఒక స్కూల్లో టీచరుగా చేరి రోజులు గడుపుతూ వుండేది. ఒక ఏడాది వరకూ నేను నళిని రెండో పెళ్ళిని గురించి తనతో మాట్లాడకపోయినా చాలా ప్రయత్నాలు చేశాను ఎవరైనా నేను చేసుకుంటానంటూ ముందుకు వస్తారేమోనని. లాభం లేకపోయింది చివరకు ఒకాయన మాకు చెప్పొచ్చాడు నువ్వే చెయ్యకూడదూ ఆ పని!' అంటూ హేళన చేశాడు ఆ హేళనే నన్ను ఈ నిర్ణయానికి తీసుకు వచ్చింది

అమ్మకీ నాన్నగారికీ నచ్చ చెప్పేందుకు చాలా ప్రయత్నించాను, కాని వాళ్ళు యిష్టపడ లేదు. చివరకు రిజిస్టరు మేరేజి చేసుకున్నాను మా పెళ్ళయి అరేళ్ళయింది ఇంతవరకూ ఎప్పుడూ ఎందుకు తొందరపడ్డానా' అనే విధంగా ఏదీ మా యింట్లో జరగలేదు ఎప్పుడు తలచుకున్నా నే చేసిన పని మంచిపనే అనిపిస్తుందినాకు నా రమేష్ నవ్వుతున్న ముఖం సంతోషంతో విప్పారిన ముఖం నా ముందు కనపడుతుంది

ఇందాకా నువ్వు కుక్కముట్టుకున్న కుండ అన్నావు మరి భార్యచచ్చి పోయిన పదిరోజులలోనే మగాడి రెండో పెళ్ళిని గురించి ఆలోచించి తామే పూనుకుని నడుం కట్టుకు చేయిస్తారే మన పెద్దవాళ్ళు మరి ఆ నీతి ఆడదానికి ఎందుకు వర్తించదూ? వాడు కుక్కముట్టుకున్నవాడు కాదంటావు ఒరే రంగా ఎంతషేమురా. మగాళ్ళంతా కుక్కలతో సమానం అన్నమాట నీ వుద్దేశ్యంలో. అంతేనా!"

"జగ్గూ! ఏడుపొకూడా నవ్విస్తావురా'

"అసలు నళిని వుద్యోగం చేసిన ఏడాదిలోనే ఎన్నిమాటలందో లోకం తను ఎంత జాగ్రత్తగా వుంటే ఏం? వయస్సులో వున్న ఆడదానికి అందులోనూ ఒంటరిగా వున్నదానికి గౌరవాన్నిచ్చే హృదయ విశాలత్వం ఎక్కడుంది మన సంఘానికి? నిప్పులాంటి దానినైనా నీచపు మాటలతో కుళ్ళబొడుస్తారు. ఆడదానికి తనవాడైన మగవాడి రక్షణ ఎల్లప్పుడూ అవసరం అందుకే అంటారు మనవాళ్ళు బంగారం పళ్ళానికైనా గోడ చేరువ వుండాలి అని."

"..............."

"నేను బహుశా పై ఏడాది అమెరికా వెళ్తాను అక్కడ బిడ్డకి తగిన ట్రీట్మెంటు యిప్పిస్తాను'

జగం! ఈ ఏడాది శలవులకే నువ్వు వచ్చేటప్పుడు నీ కుటుంబంతో రా.

ఒస్తురంగా! నళినిని వాళ్ళు చిన్నబుచ్చితే నేను సహించలేను'

"అవన్నీ నే చూసుకుంటాగా. నాకు వ్రాయి. నేనూ అప్పటికి అక్కడ వుంటా"

*

# 4

పాదాభివందనం చేసిన నళినిని అక్కున చేర్చుకుని ఆప్యాయంగా తల నిమిరింది జగన్నాథం తల్లి. 'క్షేమంగా వెళ్ళి లాభంగా రమ్మంటూ" దీవించారు తల్లి దండ్రులు కొడుకుని

ఎంత గొడవ చేస్తూ వచ్చిందో అంత గొడవ చేస్తూ బయలుదేరింది, విమానం. తేలికగా ఎగిరి పోయింది, లోపల ఎంత భారం వున్నా.

సంతోషంతో నిండిన జగన్నాథం దంపతుల హృదయాలుకూడా వివిధ రకాల ఆలోచనాలతో వినువీధుల్లో విహరిస్తున్నాయ్. ★

## చిన్నారి లోకం

(38 వ పేజీ తరువాయి)

లయ్యేదాకా ఉబ్బించి చివరకి పొట్ట పగిలి చచ్చాడు"

"తాతయ్యా - తాతయ్యా ఐతే కప్పరాజు స్నేహితులెవరూ సాయం చెయ్యటానికి రాలా' అని ప్రశ్నించింది శాంత

ఎవరు చేస్తారమ్మా - ఎంతని చేస్తారూ? తనబలం తనకుగాని ఎదరివారిబలం ఎంత స్నేహితులైనా ఎలా వస్తుంది? ఎప్పుడూ తనశక్తిదో తానుచూచుకోవాలి. సాధ్యమైనంత వరకు తగవులు లేకుండా చూచుకోవాలి ఎంతబలం ఉన్నాను అందుకనే సుమతీశతకం వ్రాసినకవి ఏమన్నాడో విన్నారా "బలవంతుడ నాకేమని పలువురతో నిగ్రహించి పలుకుట మేలా? బలవంతమైనసర్పము చలిచీమలచేత చిక్కి చావదెసుమతీ" అని తాతయ్య రాగంతీస్తూఉండగానే ఆలిండియా రేడియోలో జుల్ ఫికరాలీ భుట్టో పాకిస్తాన్ అధ్యక్షుడుగా అధికారం స్వీకరించినట్లూ, యుద్ధంలో ఓడిపోయిన ఐదురుగు సేనానాయకుల్ని (యాహ్యాఖాన్‌తో సహితంగా) బర్తరపు చేసినట్లు వార్తలు వినగానే తాతయ్య సంతృప్తిపడ్డాడు.

★